TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 109 | ఆదివారం 23 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



### నితిన్ నబీన్ అధ్యక్షతన నూతన

## జాతీయ కార్యవర్గం తొలి సమావేశం ప్రారంభం..

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధ్యక్షతన నూతన జాతీయ కార్యవర్గం తొలి సమావేశం ప్రారంభమైంది. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో సంస్థాగత నిర్మాణం, పార్టీ విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపై నూతన కార్యవర్గం చర్చించనుంది. ఈ సమావేశానికి ముందు వందేమాతరం గీతంలోని ఆరు చరణాలనూ నేతలంతా ఆలపించారు. అనంతరం రాబోయే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై చర్చ ప్రారంభమైంది.ప్రజా జీవితంలో ప్రధాని మోదీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ కార్యాచరణపైనా చర్చ జరగనుంది.

2




### ఢిల్లీలో మళ్లీ నిరసన సెగ..

## ఈ సారి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా..

దేశ రాజధాని ఢిల్లీలో మళ్లీ నిరసన చెలరేగింది. ఇటీవలే విద్యావ్యవస్థలోని అక్రమాలకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు ఆందోళనలతో దేశం అట్టుడికిపోయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు నిరసనకారులు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కదం తొక్కారు. జంతర్ మంతర్‌లో 'రిజర్వేషన్ హఠావో' పేరుతో ఆందోళనలు చేపట్టారు. బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది నిరసనకారులు ఇందులో పాల్గొన్నారు.

2



### యోగి, అఖిలేష్ సహా

## 52 మందికి బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు..

ఉత్తరప్రదేశ్‌లో 2027 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ నాయకుల భద్రతను ప్రభుత్వం మరింత కట్టుదిట్టం చేసింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, బీఎస్పీ అధినేత్రి మాయావతితో సహా మొత్తం 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు అందించినట్లు జాతీయ మీడియా వెల్లడించింది. 2027 యూపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు భద్రతా ఏర్పాట్లలో భాగంగానే ఈ చర్య చేపట్టినట్లు తెలిపింది.

## లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో లివర్‌పూల్

# ప్రతినిధుల భేటీ

### అక్టోబర్‌లో లివర్‌పూల్ ప్రతినిధుల బృందం

### భాగస్వామ్యంపై అధికారిక ఒప్పందానికి సన్నాహాలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి  లండన్‌లో పర్యటిస్తున్నారు. లండన్‌లో పలువురు ప్రతినిధులతో సీఎం భేటీ అవుతున్నారు. ఈ మేరకు తెలంగాణ అభివృద్ధిపై చర్చిస్తున్నారు. ఈరోజు (శనివారం) లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్, ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎంతో లివర్‌పూల్ ప్రతినిధులు చర్చించారు.

2 లో..





### తెలంగాణ అభివృద్ధికి

## అడ్డంకులు సృష్టిస్తోంది..

2



తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందంటూ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్తే అనుమతి నిరాకరించడం కేంద్రం నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు.




2

## విద్యుత్ రంగంలో సరికొత్త టెక్నాలజీ.. నెక్లెస్ రోడ్‌లో పవర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

### సహజ న్యాయసూత్రం ప్రకారం

## ఆ వ్యాఖ్యల్ని ఎందుకు ఖండించలేదు



2

కాంగ్రెస్ ప్రభుత్వం అందరినీ సమానంగా చూస్తోందని బీసీలను ఒకలా, రెడ్డిలను మరోలా చూడట్లేదని తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి పేర్కొన్నారు. ఈ రోజు(శనివారం) ఏబీఎన్‌తో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై సొంత పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై స్పందించారు. కొండా సుస్మిత వ్యవహారంపై అధిష్ఠానం స్పందించిందని, ఈ మేరకు మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసిందన్నారు.



### గచ్చిబౌలిలో కుప్పకూలిన

## ఏడంతస్తుల భవనం.. ఇద్దరి మృతి

2

హైదరాబాద్‌లోని మాదాపూర్ సర్కిల్ పరిధి గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఈరోజు (శనివారం) ఏడంతస్తుల భవనం కుప్పకూలింది. కేవలం 50 గజాల స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా పక్కకు వాలి సమీపంలోని వైట్ ఫీల్డ్ అపార్ట్‌మెంట్‌పై కుప్పకూలింది.

# లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో లివర్‌పూల్ ప్రతినిధుల భేటీ

## నితిన్ నబీన్ అధ్యక్షతన నూతన జాతీయ కార్యవర్గం తొలి సమావేశం ప్రారంభం..

ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధ్యక్షతన నూతన జాతీయ కార్యవర్గం తొలి సమావేశం ప్రారంభమైంది. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో సంస్థాగత నిర్మాణం, పార్టీ విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపై నూతన కార్యవర్గం చర్చించనుంది. ఈ సమావేశానికి ముందు వందేమాతరం గీతంలోని ఆరు చరణాలనూ నేతలంతా ఆలపించారు. అనంతరం రాబోయే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై చర్చ ప్రారంభమైంది. ప్రజా జీవితంలో ప్రధాని మోదీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ కార్యాచరణపైనా చర్చ జరగనుంది. అక్టోబర్ 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ప్రధానమంత్రిగా ఆయన పదవీకాలం వరకు సాగిన ప్రయాణాన్ని ప్రజలకు వివరించడంపై చర్చించనున్నారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించాలని ప్రణాళిక రూపొందిస్తున్నారు. కాగా, బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశంలో తెలుగు రాష్ట్రాల నుంచి పురందేశ్వరి, విష్ణువర్ధన్ రెడ్డి, డీకే అరుణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.మరోవైపు, నితిన్ నబీన్ కొత్త టీమ్‌లో అనుభవం, యువ నాయకత్వం, ప్రాంతీయ, సామాజిక సమీకరణాల ఆధారంగా ప్రాతినిధ్యం కల్పించారు. దీంతో స్మృతి ఇరానీ, రామ్ మాధవ్, బిప్లబ్ దేవ్, సునీల్ బన్సల్ తదితరులకు కీలక బాధ్యతలు దక్కాయి.

## ఢిల్లీలో మళ్లీ నిరసన సెగ.. ఈ సారి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

దేశ రాజధాని ఢిల్లీలో మళ్లీ నిరసన చెలరేగింది. ఇటీవలే విద్యావ్యవస్థలోని అక్రమాలకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు ఆందోళనలతో దేశం అట్టుడికిపోయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు నిరసనకారులు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కదం తొక్కారు. జంతర్ మంతర్‌లో 'రిజర్వేషన్ హఠావో' పేరుతో ఆందోళనలు చేపట్టారు. బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది నిరసనకారులు ఇందులో పాల్గొన్నారు. వీరిలో పలువురు రిజర్వేషన్లను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేయగా, కొందరు ఆర్థిక అసమానతల ఆధారంగా రిజర్వేషన్లను కేటాయించాలన్నారు. సుమారు 5.4 మిలియన్ల ఫాలోవర్లున్న ఓ ఇన్‌స్టాగ్రామ్ పేజీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం కొనసాగింది. ఆగస్టు 21 తేదీన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గళం విప్పాలని ఆ పేజీ ఇదివరకే పోస్ట్ పెట్టింది.జంతర్ మంతర్‌లో ఆందోళనల నేపథ్యంలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. రిజర్వేషన్ హఠావో ఆందోళన్ కార్యక్రమాన్ని సాయంత్రం 4 గంటల వరకు రామ్‌లీలా మైదానంలో నిర్వహించుకునేందుకు తొలుత అనుమతిచ్చారు. కానీ ఒకరోజు ముందు నిరసన వేదికను మార్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎక్కడికీ వెళ్లేది లేదని, తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకు జంతర్ మంతర్‌లోనే శాంతియుతంగా ఆందోళన చేపడతామని నిరసనకు నాయకత్వం వహిస్తున్న అభిషేక్ అగ్నిహోత్రి చెప్పారు.

### రిజర్వేషన్ చట్టాలను బలవంతంగా రుద్దుతున్నారు..

బిహార్ నుంచి ఆందోళనలో పాల్గొన్న ప్రత్యూష్ గౌర్ అనే వ్యక్తి రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకించారు. వాటిని బలవంతంగా ప్రజలపై రుద్దుతున్నారన్నారు. దీనివల్ల ఎక్కువ మార్కులు సాధించిన జనరల్ కేటగిరీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన చెందారు. ప్రభుత్వాలు నిరసనల తరువాతే ప్రజలు డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవడం సరికాదన్నారు. పాలకులు ప్రజా సమస్యలపై కాకుండా మతాలు, కులాలపై శ్రద్ధ పెడుతున్నారని వ్యాఖ్యానించారు.

## యోగి, అఖిలేష్ సహా 52 మందికి బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు.. యూపీ ఎన్నికలకు ముందు కీలక భద్రతా చర్యలు..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఉత్తరప్రదేశ్‌లో 2027 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ నాయకుల భద్రతను ప్రభుత్వం మరింత కట్టుదిట్టం చేసింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, బీఎస్పీ అధినేత్రి మాయావతితో సహా మొత్తం 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు అందించినట్లు జాతీయ మీడియా వెల్లడించింది. 2027 యూపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు భద్రతా ఏర్పాట్లలో భాగంగానే ఈ చర్య చేపట్టినట్లు తెలిపింది. బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు అందుకున్న వారిలో యోగి ఆదిత్యనాథ్, అఖిలేష్ యాదవ్, మాయావతితో పాటు రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖ రాజకీయ నాయకులు ఉన్నారు. మొత్తం 11 మంది రాష్ట్ర మంత్రులు కూడా ఈ జాబితాలో ఉన్నారు. భద్రతా అవసరాల సమీక్ష అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లను రెండు దశల్లో అందించినట్లు తెలుస్తోంది. మొదటి దశలో 8 మంది నేతలకు, రెండో దశలో మరో 44 మందికి జాకెట్లు ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ ఒక్కో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ విలువ రూ.10 లక్షలని సమాచారం . 2027లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండడంతో భారీ బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు వంటి కార్యక్రమాల్లో ప్రముఖ నేతలు పెద్ద సంఖ్యలో ప్రజలను కలుసుకోనున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ నాయకుల భద్రతపై యూపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అయితే 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు ఇవ్వడానికి ఏదైనా నిర్దిష్ట దాడి ముప్పు లేదా ప్రత్యేక నిఘా సమాచారం కారణమా అన్నది అధికారికంగా వెల్లడించలేదు.

## సహజ న్యాయసూత్రం ప్రకారం ఆ వ్యాఖ్యల్ని ఎందుకు ఖండించలేదు: మల్లు రవి

హైదరాబాద్,

కాంగ్రెస్ ప్రభుత్వం అందరినీ సమానంగా చూస్తోందని బీసీలను ఒకలా, రెడ్డిలను మరోలా చూడట్లేదని తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి పేర్కొన్నారు. ఈ రోజు(శనివారం) ఏబీఎన్‌తో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై సొంత పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై స్పందించారు. కొండా సుస్మిత వ్యవహారంపై అధిష్ఠానం స్పందించిందని, ఈ మేరకు మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసిందన్నారు. దీనిపై మంత్రి సురేఖ వాట్సాప్‌లో వివరణ లేఖను పంపినట్లు తెలిపారు. అయితే.. ఈ లేఖపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో పార్టీ పెద్దలు చర్చిస్తున్నారని చెప్పారు.సుస్మిత చేసిన వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని పేర్కొన్న కొండా సురేఖ వివరణను మల్లు రవి వ్యతిరేకించారు. 'పార్టీకి వ్యతిరేకంగా ఒకరు మాట్లాడుతుంటే దేవదాయశాఖ మంత్రి హోదాలో ఉన్న కొండా సురేఖ ఎందుకు స్పందించలేదు? పార్టీ సహజ న్యాయ సూత్రాల ప్రకారం ఖండించాల్సింది. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నప్పుడు మౌనంగా ఎందుకు ఉన్నారు?' అని ప్రశ్నించారు. కాగా.. గతంలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై సుస్మిత వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.అలాగే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన అంశంపై కూడా మల్లు రవి స్పందించారు.

### అక్టోబర్‌లో లివర్‌పూల్ ప్రతినిధుల బృందం

### భాగస్వామ్యంపై అధికారిక ఒప్పందానికి సన్నాహాలు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లండన్‌లో పర్యటిస్తున్నారు. లండన్‌లో పలువురు ప్రతినిధులతో సీఎం భేటీ అవుతున్నారు. ఈ మేరకు తెలంగాణ అభివృద్ధిపై చర్చిస్తున్నారు. ఈరోజు (శనివారం) లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్, ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎంతో లివర్‌పూల్ ప్రతినిధులు చర్చించారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి లివర్‌పూల్ ప్రతినిధులు ఆసక్తి చూపిస్తున్నారు. లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, క్రియేటివ్ ఎకానమీపై భాగస్వామ్యం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌కు లివర్‌పూల్ ప్రతినిధుల బృందం అక్టోబర్‌లో రానుంది. హైదరాబాద్ పర్యటనలో లివర్‌పూల్ భాగస్వామ్యంపై అధికారిక ఒప్పందానికి సన్నాహాలు చేస్తున్నారు.

### లండన్ ఇంపీరియల్ కాలేజీతో తెలంగాణ భాగస్వామ్యంపై చర్చలు: సీఎం సలహాదారు రామకృష్ణారావు

లండన్ ఇంపీరియల్ కాలేజీతో తెలంగాణ భాగస్వామ్యంపై చర్చలు జరిగాయని సీఎం సలహాదారు కె. రామకృష్ణారావు తెలిపారు. ఇంపీరియల్ కాలేజీని సందర్శించామని అన్నారు. ఆ కాలేజీ ప్రతినిధులతో విద్యా సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించామని వెల్లడించారు. తెలంగాణలో షార్ట్‌టర్మ్, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులపై పరిశీలిస్తున్నామని అన్నారు. పరిశోధన, విద్యార్థులు - అధ్యాపకుల మార్పిడిపై ఇంపీరియల్ ఆసక్తి చూపిస్తోందని వివరించారు.ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఇంపీరియల్ ప్రతినిధులకు ఆహ్వానించామని రామకృష్ణారావు చెప్పారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ జరుగుతుందని తెలిపారు. ఇంజనీ, బిజినెస్ విద్యలో ప్రపంచ ప్రఖ్యాత సంస్థగా ఇంపీరియల్ కాలేజ్‌కి పేరొందని వెల్లడించారు. అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తెలంగాణ అభివృద్ధికి భాగస్వామ్య చర్చలు జరిగాయని వివరించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ విద్యా కార్యక్రమాలకు కొత్త అవకాశాలు కల్పిస్తున్నట్లు రామకృష్ణారావు పేర్కొన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తోంది.. కేంద్రంపై మంత్రి పొన్నం ఫైర్..

సిద్ధిపేట: అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందంటూ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్తే అనుమతి నిరాకరించడం కేంద్రం నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సందర్భంగా కేంద్రం తీరుపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. దీనిపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.'పల్లె పల్లెకు పొన్నం అన్న- పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో మంత్రి పొన్నం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెబుతున్న 'వికసిత్ భారత్-2047' లక్ష్యం నెరవేరాలంటే ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణకు న్యాయంగా రావాల్సిన ఆర్థిక సహకారం, నిధుల విషయంలో కేంద్రం సానుకూలంగా వ్యవహరించాలని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం రాష్ట్ర బీజేపీ నాయకులు ఎందుకు గళమెత్తడం లేదని మంత్రి ప్రశ్నించారు. కేంద్రం పక్క రాష్ట్రాలకు నిధులు ఇస్తున్నప్పుడు తెలంగాణకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని వారిని సూటిగా ప్రశ్నించారు.రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కేంద్రం కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం 'పల్లె పల్లెకు పొన్నం అన్న- పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మంత్రి పొన్నం వెల్లడించారు.

## విద్యుత్ రంగంలో సరికొత్త టెక్నాలజీ.. నెక్లెస్ రోడ్‌లో పవర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

హైదరాబాద్,

నగరంలోని నెక్లెస్ రోడ్‌లో పీపుల్స్ ప్లాజాలో పవర్ ఎగ్జిబిషన్--2026 ఘనంగా ప్రారంభమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో విద్యుత్ రంగంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతలను ప్రదర్శిస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, వినియోగంలో చోటుచేసుకుంటున్న సాంకేతిక మార్పులను ప్రజలకు పరిచయం చేయడం ఈ ఎగ్జిబిషన్ ప్రధాన ఉద్దేశంగా ఉంది.ఎగ్జిబిషన్‌లో విద్యుత్ భద్రతా చర్యలు, పునరుత్పాదక ఇంధన వనరులకు సంబంధించిన ప్రత్యేక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. స్మార్ట్ మీటరింగ్, ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ఛార్జింగ్




వ్యవస్థలు వంటి నూతన సాంకేతికతలపై సందర్శకులకు అవగాహన కల్పిస్తున్నారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలను ప్రజలు ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు.

## గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతస్తుల భవనం.. ఇద్దరి మృతి

హైదరాబాద్,

హైదరాబాద్‌లోని మాదాపూర్ సర్కిల్ పరిధి గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఈరోజు (శనివారం) ఏడంతస్తుల భవనం కుప్పకూలింది. కేవలం 50 గజాల స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా పక్కకు వాలి సమీపంలోని వైట్ ఫీల్డ్ అపార్ట్‌మెంట్‌పై కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ పాక్షికంగా దెబ్బతింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఆ వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. మృతిచెందిన వారిని మధ్యప్రదేశ్‌కు చెందిన మహబత్, ఉమేశ్‌గా గుర్తించారు.ఈ సంఘటన స్థలానికి హైడ్రా, డీఆర్‌ఎఫ్ టీమ్స్ చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. సీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనం నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఈ నిర్మాణానికి సీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులిచ్చి ఈ భవనాన్ని యజమాని నిర్మిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.అక్రమంగా ఈ బిల్డింగ్ నిర్మాణాన్ని ఖాజా అనే వ్యక్తి చేపట్టాడు. అంజయ్య నగర్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో భవనాలను నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఖాజా నిర్మిస్తున్న అక్రమ భవనంపై పలుమార్లు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదు చేశారు. రెండేళ్ల క్రితం ఇదే అంజయ్య నగర్‌లో ఐదు అంతస్తుల భవనం పక్కకు ఒరిగింది.

### రెండు మృతదేహాలను గుర్తించాం: సుధాకర్ రావు

ఈ ప్రమాదంపై రీజనల్ ఫైర్ ఆఫీసర్ సుధాకర్ రావు మాట్లాడారు. భవనం కుప్పకూలిందనే సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలికి చేరుకున్నామని తెలిపారు. విక్టిమ్ లోకేషన్స్ సిస్టం ద్వారా శిథిలాల కింద రెండు మృతదేహాలు ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. ఆ మృతదేహాలను వెలికి తీసి పోలీసులకు అప్పగించామని చెప్పారు. ఇంకా శిథిలాల కింద ఎవరైనా ఉన్నారా..? అని తనిఖీలు చేస్తున్నామని అన్నారు. ఉదయం భవనంలో పనిచేయడానికి ఇద్దరు వచ్చినట్లుగా స్థానికులు చెప్పారని సుధాకర్ రావు పేర్కొన్నారు.

## ఫార్మా కంపెనీలో పేలిన రియాక్టర్.. ఇద్దరు మృతి

యాదాద్రి భువనగిరి:

భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెంలో హేజోలో ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనలో మరో 12 మందికి గాయాలయ్యాయి. పేలుడు కారణంగా మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడుతోన్నాయి. పొగ దట్టంగా అలముకుంది. మూడు నెలల వ్యవధిలో కంపెనీలో రియాక్టర్ రెండోసారి పేలింది. కంపెనీ నుంచి విష రసాయనాలు వెలుబడుతోన్నాయి. ఘాటైన వాసన వెదజల్లడంతో సమీప గ్రామాల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దోతిగూడెం, అంతమ్మగూడెం వరకు రసాయనాల ఘాటు వ్యాపించింది ఫైర్ ఇంజన్‌తో మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నా కూడా రసాయనాలు లీక్ అవుతుండటంతో పెద్ద ఎత్తున వ్యాపిస్తోన్నాయి.



# ఎస్సీ సెల్ శ్రేణులు సమరశంఖం పూరించాలి

ఆగస్టు 30న రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటనను విజయవంతం చేయాలి

మండల అధ్యక్షులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ శ్రేణులు సమరశంఖం పూరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పార్టీ అధిష్ఠానం నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో ఎస్సీ సెల్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు.వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశం శనివారం వరంగల్ కాశీబుగ్గలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు, జిల్లా బాధ్యులు సమావేశానికి హాజరయ్యారు.సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ ఇన్‌చార్జ్‌లు పుల్యాల గాంధీ, నత్తి కోర్నేలు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ గోవిందు శ్వేత హాజరై పార్టీ కార్యక్రమాల నిర్వహణ, సంస్థాగత బలోపేతం, మండల స్థాయిలో ఎస్సీ సెల్‌ను మరింత క్రియాశీలంగా తీర్చిదిద్దడం తదితర అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆగస్టు 30న రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పర్యటనను విజయవంతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేల, ఎంపీల, ఎమ్మెల్సీల సహకారంతో వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల పరిధిలో చేపట్టనున్న ఈ పర్యటనలో భాగంగా హనుమకొండ హయగ్రీవచారి గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ సెల్ శ్రేణులను తరలించాలని సూచించారు.మండల స్థాయి నుంచి సమన్వయంతో పనిచేస్తూ సభను విజయవంతం చేయాలని, ప్రతి మండలంలో పార్టీ శ్రేణులను సమీకరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని చిలువేరు శ్రీనివాస్ సూచించారు. పార్టీ అధిష్ఠానం నిర్దేశించిన కార్యక్రమాలను క్రమశిక్షణతో అమలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు.సమావేశంలో పాల్గొన్న వారురాయపర్తి మండల అధ్యక్షుడు కందికట్ల యాకయ్య, సంగెం మండల అధ్యక్షుడు కట్ల నాగరాజు, గీసుకొండ మండల అధ్యక్షుడు కొమ్ముల వినయ్, నల్లబెల్లి మండల అధ్యక్షుడు పరికి పవన్, ఖానాపూర్ మండల అధ్యక్షుడు బత్తిని సునీల్, జిల్లా బాధ్యులు బూడిద రవి, గన్నారం యాకయ్య, చిర్ర మల్లయ్య, సదిరం సంజీవ్, పరికిస్వామి, మల్లెపాక సమ్మయ్య, బుగ్గ యుగంధర్, మంద అనిల్, గారే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిలువేరు శ్రీనివాస్
వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్



**నకిరేకల్**

పలువురి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పరామర్శించారు.నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన నర్సింగ్ నాగరాజు గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామానికి చెందిన పాలడుగు బాలమ్మ గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నార్కెట్ పల్లి మండలం ఔరవాణి గ్రామానికి చెందిన నడిగోటి పాలనరసింహ గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన బొందల రఘుపతి గారి కుమారుడు ఇటీవల పాము కాటుకు గురై మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని, ఎమ్మెల్యే గారు భరోసా ఇచ్చారు.



అన్నారం గ్రామంలో గత వారం అనారోగ్య కారణంతో బొమ్మపాల కొండలు మరణించడం జరిగింది
గ్రామ సర్పంచి గారి ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి గారు వెంటనే స్పందించి తక్షణ 10,000 ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్నారం సర్పంచ్(స,హ) కట్టా రాకేష్ రెడ్డి గారు ఉపసర్పంచ్ లింగమ్మ గారు
మూడో వార్డ్ మెంబర్ జానకమ్మ శ్రీనివాస్ రెడ్డి గారు రెండో వార్డ్ మెంబర్ సరిత శంకరయ్య గారు మరియు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,నందికొండ మున్సిపాలిటీలో,హిల్ కాలనీ నందు రెడ్డి జనసేన సంఘం ఆధ్వర్యంలో"రాజా బహద్దూర్ వెంకట రామారెడ్డి గారి 146 వ జయంతి"కార్యక్రమంలో నందికొండ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,సోషల్ మీడియా సభ్యులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు,మున్సిపాలిటీ కౌన్సిలర్లు,వైస్ చైర్మన్,మున్సిపాలిటీ చైర్మన్ మరియు పట్టణ నాయకులతో పాటు కలిసి హాజరై,వారి చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులర్పించి,వారు చేసిన సేవలు స్మృతించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు

# నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి లింగం రవి ఆరోపించారు. జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో శనివారం ఏఐవైఎఫ్ తాండూర్ మండల 3వ మహాసభ కొండు సాయికుమార్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా లింగం రవి సంఘం జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2014లో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోదీ ప్రభుత్వం, ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, ఉన్న ఉద్యోగాలను తొలగిస్తోందని ఆరోపించారు. కులం, మతం పేరుతో యువతను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఆసిఫాబాద్:**

ఆసిఫాబాద్ మండలం అంకుసాపూర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం







నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తోందని, కొత్త కార్డులు వాటర్ ప్రూఫ్ తో పాటు పలు భద్రతా ఫీచర్లు, క్యూఆర్ కోడ్ తో ఉంటాయని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సన్నబియ్యం పథకం ద్వారా పేదలకు నాణ్యమైన బియ్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ టేకం గంగారం,ఉప సర్పంచ్ దుర్గం లక్ష్మి , డీసీసీ ఉపాధ్యక్షులు తారిక్ ,ఆసిఫాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాపర్తి మురళి,జి పి ఓ, సరోజన,పోల్కర్ లక్ష్మి, పోర్ల పోచయ్య,పోల్కర్ రామ్ చందర్,షబానా,రేగుంట యశోద గ్రామ పెద్దలు రేగుంట కేశవ్, జంగపల్లి శేఖర్, పోల్కర్ రామచందర్, దుర్గం లింగయ్య,దుర్గం సంజీవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాము, యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

**హనుమకొండ జిల్లా**

హుస్నాబాద్ నియోజకవర్గంలో భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్..ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్థుల సమక్షంలో అధికారులతో సమీక్షా..అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలు ,వ్యక్తిగత సమస్యల పై వినతి పత్రాలు స్వీకరించి అధికారులతో మాట్లాడి సమస్యా పరిష్కారానికి చర్యలు తీసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజా పాలన ప్రభుత్వంలో మల్లారం గ్రామ ప్రగతి నివేదిక
గ్రామంలో 1280 రేషన్ కార్డులు పంపిణీ చేయగా వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం 383 పెన్షన్లు వస్తున్నాయి.. కొత్త పెన్షన్లకు ఈనెల 31 తేదీ వరకు అప్లికేషన్లు జరుగుతున్నాయని 7 రకాల పెన్షన్లు వితంతు,ఒంటరి మహిళలు, దివ్యాంగులకు,గీతా,చేనేత కార్మికులు బోదకాలు, తలసేమియా,ఎ×ఎ,పేషంట్ లకు పెన్షన్లు అప్లై చేసుకోవాలి
గ్రామానికి 13 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా .. ఇల్లు పూర్తయ్యాయి..2 వ దశ ఇందిరమ్మ ఇల్లు పెండింగ్ లో ఉన్నాయి
824 కుటుంబాలకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం 943 కుటుంబాలకు మహా లక్ష్మీ గ్యాస్ సబ్సిడీ కింద అందుతుందిూప్త్రస్త్ర 64 గ్రూప్ లకు వడ్డీలేని రుణాలు విడుదల చేయడం జరిగింది 1230 కుటుంబాలకు రైతు భరోసా పథకం కింద నిధులు విడుదల అయ్యాయి..రైతు భీమా కింద ఇద్దరు రైతులకు 10 లక్షలు విడుదల చేయడం జరిగింది..1230 మంది రైతులకు రైతు రుణమాఫీ కింద మాఫీ చేయడం జరిగిందికళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ లకు 62 మంది కి 62 చెక్కులు విడుదల చేయడం జరిగింది..మల్లారం గ్రామంలో పలు సమస్యల పై మంత్రి గారి దృష్టికీ తీసుకొచ్చిన గ్రామస్థులు..ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకే గ్రామాల్లో పర్యటనలు –మంత్రి పొన్నం ప్రభాకర్వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవాలి
రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలిఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం ..సర్పంచ్ 10 ఎకరాలకు 5 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారు వారికి అభినాదనలుఅర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం.. ఈనెల 31 వరకు పెన్షన్లు అప్లికేషన్ ప్రక్రియ కొనసాగుతుంది..అర్హులు అప్లై చేసుకోవాలిగ్రామాల్లో ఆరోగ్య పరిరక్షణపై ఆశా ల ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకొని వైద్యారోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం.గ్రామంలో 141 మందికి బీపీ ఉంది వారికి నెల నెల మందులు సిబ్బంది అందిస్తున్నారు..
పీఎం సూర్య ఘర్ ద్వారా మన ఇంటిపై ఉన్న సూర్య శక్తిని విద్యుత్ శక్తిగా మార్చడం..



ప్రతి ఒక్కరు జలసిరి కార్యక్రమం ద్వారా ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి
గ్రామాల్లో స్టీల్ బ్యాంక్ వాడుకోవాలి..ప్లాస్టిక్ నిషేధించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి..పిల్లలకు



చదువుతో పాటు ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలి.. హుస్నాబాద్ లో కబడ్డీ అకాడమీ మంజూరు అయింది..ఎల్ నినో ప్రభావం తో వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలు వేసుకోవాలి..కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గూడెల్లి కల్పన,జిల్లా అధికారులు, మండల అధికారులు, గ్రామ ప్రజలు,రైతులు, మహిళా సంఘాలు

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# భాగ్యనగరికి మెట్రో మణిహారం



భాగ్యనగరంలోని పాతబస్తీ పుర వీధుల్లో పర్యటిస్తుంటే ఆసక్తికరమైన ఫ్లెక్సీలు కనిపిస్తుంటాయి. మూసీ నది దాటిన తర్వాత చారిత్రాత్మకమైన పాతబస్తీలో మెట్రో రైలు పనుల్లో భాగంగా కూలుస్తున్న నిర్మాణాల ముందు 'ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ' అంటూ పోస్టర్లులో కనిపించే నినాదాలు కార్యరూపం దాలుస్తున్నాయని స్థానికులు భావిస్తున్నారు. ప్రభుత్వం న్యూ సిటీతో పాటు ఒరిజినల్ ఓల్డ్ సిటీకి కూడా సమ ప్రాధాన్యతిస్తుందనే విశ్వాసం అక్కడి ప్రజల్లో కలుగుతోంది. నగరం నలువైపులా ఉన్న మెట్రో రైలును పాతబస్తీలో కూడా విస్తరింపచేసేందుకు పనులు వేగవంతం చేయాలని, భూసేకరణ వేగవంతం చేసి, త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడంతో ఒరిజినల్ సిటీకి గుర్తింపు లభిస్తుందనే భరోసా పాతబస్తీ వాసుల్లో కలుగుతోంది. హైదరాబాద్ అభివృద్ధి కథలో పాతబస్తీకి మెట్రో రైలు అనుసంధానం చాలా కాలంగా అసంపూర్తిగా ఉన్న అధ్యాయం. గ్రేటర్‌లోని ఇతర ప్రాంతాల్లో మెట్రో పరుగులు తీస్తున్నా నగరంలో దాదాపు 25 శాతానికిపైగా జనాభా నివసించే పాతబస్తీలో మాత్రం మెట్రో అందుబాటులో లేకపోవడం పెద్ద లోటుగా మారింది. నగరంలో రవాణా సౌకర్యాలను మెరుగుపర్చడంలో భాగంగా 2012లో మూడు మార్గాల్లో మెట్రో రైలు పనులు ప్రారంభమైనా వాటిలో జెబిఎస్ ఫలక్‌నుమా కారిడార్ అసంపూర్తిగా మిగిలిపోవడంతో పాతబస్తీ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ మార్గంలో ఎంజిబిఎస్ వరకు పనులు పూర్తయినా, అక్కడి నుంచి ఫలక్‌నుమా వరకు ఉన్న పాతబస్తీ భాగం మాత్రం అనేక కారణాలతో పెండింగ్‌లో ఉండిపోయాయి. పాతబస్తీ మెట్రో ఆలస్యానికి సాంకేతిక సమస్యలే కాకుండా సామాజిక, రాజకీయ సున్నితత్వం కూడా కారణమైంది. ఇక్కడి ఇరుకైన రహదారులు, భారీగా ఉన్న ఆస్తులు, మతపరమైన, వారసత్వ కట్టడాలు, భూసేకరణ వంటి సమస్యలతోపాటు స్థానిక రాజకీయ ఆధిపత్య ధోరణులు కూడా అడ్డంకిగా నిలిచాయి. పాతబస్తీలో 103 మతపరమైన కట్టడాలు ఉన్నాయని, వాటి పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని మెట్రో మార్గాన్ని రూపొందించాల్సి వస్తుందని 2018లో నాటి ప్రభుత్వం వెల్లడించి చేతులు దులుపుకుంది. ఈ నిర్మాణాల్లో 21 మసీదులు, 12 ఆలయాలు, 12 ఆశూర్ఖానాలు, 33 దర్గాలు, 7 శ్మశాన/ సమాధి ప్రాంతాలు, 6 చిల్లాలు తదితర సున్నిత ప్రాంతాలు ఉన్నాయి. స్టేషన్ ప్రాంతాల రూపకల్పనలో మార్పులు చేస్తూ వీలైనంత వరకు మతపరమైన, వారసత్వ కట్టడాలను కాపాడే ప్రయత్నం చేశారు. దాదాపు అన్నింటినీ కాపాడేలా ఇంజినీరింగ్ పరిష్కారాలు రూపొందించారు. ఒక దశలో ప్రభావితమయ్యే నిర్మాణాల సంఖ్యను 18కు, ఆ తర్వాత ఇప్పుడు కేవలం నాలుగుకు తగ్గించగలిగారు. పాతబస్తీ మెట్రో విషయంలో హెరిటేజ్ పరిరక్షణ అంశం కీలకంగా మారి న్యాయస్థానం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. పురావస్తు కట్టడాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపడుతున్నట్టు ప్రభుత్వం ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందిన హైకోర్టు నిర్మాణాల తొలగింపు పనుల నిలిపివేతకు ఆమోదించకుండా, మెట్రో నిర్మాణ పనులు కొనసాగించవచ్చని తీర్పు ఇవ్వడంతో మరింత వేగవంతంగా పనులు కొనసాగుతున్నాయి. చాలా ఆస్తులు చిన్నచిన్న వ్యాపార సంస్థలు, నివాసాలు, పాత భవనాలుగా ఉండటంతో భూసేకరణ ప్రక్రియ సులభంగా సాగలేదు. మెట్రో నిర్మాణానికి అవసరమైన రహదారి వెడల్పు, ఆస్తుల నష్టం, పరిహారం వంటి అంశాలపై స్థానికంగా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అందువల్ల రాజకీయంగా కూడా ఈ అంశం అత్యంత సున్నితంగా మారింది. ఒక ప్రభుత్వం ప్రణాళికలు ప్రకటించడం, మరో ప్రభుత్వం వాటిని పునఃసమీక్షించడం వంటి పరిణామాలతో పనులకు నిత్యం బ్రేకులు పడ్డాయి. ప్రభుత్వంలో చిత్తశుద్ధి ఉంటే పనులు పూర్తి అవుతాయని చెప్పడానికి సుల్తాన్ బజార్‌లో మెట్రో రైలు నిర్మాణమే నిదర్శనం. జెబిఎస్ ఫలక్‌నుమా మార్గంలో వ్యాపారాలకు కీలకమైన సుల్తాన్ బజార్‌లో కూడా పాతబస్తీవలే పలు అభ్యంతరాలు ఎదురైనా నాటి ప్రభుత్వం ముందుకెళ్లింది కానీ, అదే సమయంలో పాతబస్తీలో మాత్రం రాజకీయాల ఒత్తిడికి లొంగడంతో ఆ లైన్ ఎంజిబిఎస్ వరకే పరిమితమైంది. సమస్యలకు రాజకీయ రంగు పులమడం కంటే, వాటిని పరిష్కరించి పనులు పూర్తి చేయడమే ముఖ్యమన్న దిశగా ప్రస్తుత ప్రభుత్వం పాతబస్తీలో ముందుకు సాగుతుండడం ఆహ్వానించదగ్గ పరిణామం. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యూహాత్మకంగా పాతబస్తీ పనులను ప్రారంభించి భూసేకరణలో భాగంగా 90 శాతం వరకు కట్టడాలను విజయవంతంగా తొలగించగలిగింది. అసంపూర్తిగా మిగిలిన పాతబస్తీ మెట్రో పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని కంకణం కట్టుకున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 2023 లో సన్నాహక చర్యలు ప్రారంభించింది. పాత ప్రతిపాదనలైన 5.5 కి.మీ.ల ఎంజిబిఎస్ -ఫలక్‌నుమా మార్గాన్ని మరింత విస్తృత పరిచి ఫేజ్- 2లో 7.5 కి.మీ.లతో చాంద్రాయణగుట్ట వరకు పొడిగించనుంది. సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, షంషీర్‌గంజ్, అలియాబాద్, ఫలక్‌నుమా ప్రాంతాల్లో స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం వంటి చారిత్రక ప్రాంతాలకు సమీపంగా స్టేషన్లు రానున్నాయి. పాతబస్తీకి మెట్రో అంటే కేవలం రవాణా సౌకర్యం కాదు. సంస్థ పిపిపి విధానంలో నిర్వహించింది.

# మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

**వాషింగ్టన్ :**

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్‌ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్‌ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం



పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

# రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ఠ స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

**ఎంఎస్‌ఎంఇలకు మద్దతును పెంచాయి**

**రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు**

**ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస**

**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్‌ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్‌ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్‌ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.



# సూర్యాపేట కు బుల్లెట్ ట్రైన్ ఇచ్చే వరకు పోరాటమాగదు..

## ఎస్సీ సంక్షేమ పథకాల అమలుపై ఉద్యమానికి పిలుపు

### చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి



ఆగస్టు 22 । ప్రతినిధి

ఎస్సీ సంక్షేమ పథకాలపై ఉద్యమించండి.. ఆగస్టు 19 నుంచి 31 వరకు జిల్లా సదస్సులను విజయవంతం చేయండ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పథకాన్ని వెంటనే అమలు సీఎం దళితులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి లేదంటే మరో! చేవెళ్ల డిక్లరేషన్తో పాటుగా గత అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు దళితులకు అనేక వాగ్దానాలు చేశారు, అది వెంటనే అమలు చేయాలి. అంబేద్కర్ తో పాటుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన ఇతర హామీలు ను నెరవేర్చాలని కోరుతున్నారు. అరులైన ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమిని ఇవ్వాలి. జీవో నెంబర్ 58 59 కింద ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు కట్టుకున్న దళిత కుటుంబాలకు పట్టాలు ఇవ్వాలి. విద్యార్థి చట్టాన్ని అమలు చేస్తూ దళిత పేద విద్యార్థులకు కార్పొరేట్ స్కూల్లో కాలేజీల్లో 25 శాతం సీట్లు కేటాయించాలి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు ఉపయోగపడే రుణాలు అందించడానికి పదిహేను వేల కోట్ల రూపాయలు కేటాయించాలి. అసైన్డ్ భూములకు పట్టాలికి ప్రజా ప్రయోజనాల పేరుతో గత ప్రభుత్వాలు దళితుల నుండి బలవంతంగా లాక్కున్న అకౌంట్ దళితులకే తిరిగి ఇవ్వాలి. పరిశుద్ధ్య కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి గణేశ విగ్రహం 20000 రూపాయలు ఇవ్వాలి.

మా యొక్క న్యాయమైన కోరికలను దావదానంగా స్వీకరించి అమలు చేశారని లేనిపక్షంలో సంక్షేమ పథకాలకు సాధించేవరకు విశ్రమించకుండా పోరాటం చేస్తామని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాం దళితుల ఆత్మకూరు కోసం ఆర్థిక అభివృద్ధి కోసం ఎంఆర్పిఎస్ లక్ష్యం. ఎస్సీ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణకు పిలుపునిచ్చింది. ఎస్సీ వర్గాలకు సంబంధించిన సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి తదితర అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నట్లు కరపత్రంలో పేర్కొన్నారు.

ప్రభుత్వం ప్రకటించిన హామీలు, సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు అర్హులైన ఎస్సీ కుటుంబాలకు ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, ఎస్సీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. జీవో నంబర్లు 58, 59 కింద ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న దళిత కుటుంబాలకు పట్టాలు ఇవ్వాలని, విద్యార్థుల సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించి స్వయం ఉపాధికి ప్రోత్సాహం కల్పించాలని డిమాండ్లు చేశారు. అలాగే దళితులపై జరుగుతున్న వివక్ష, సామాజిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఆగస్టు 19 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే జిల్లా సదస్సులను విజయవంతం చేయాలని, ఎస్సీ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల కోసం గళం వినిపించాలని ఎంఆర్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాల అమలు కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ గంటా, బట్టు దాసు రావు ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బీమ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ నాగని, బి నాగరాజు బోరబండ డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, మరియు జూబ్లీహిల్స్ అధ్యక్షులు సంజీవ్ సాయికుమార్ యువ నాయకుడు పాల్గొన్నారు.






సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 22( అన్వేషనేత్రం ):

వ్యవసాయ వాణిజ్య వ్యాపార పరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిన సూర్యాపేట పట్ల పాలకులకు చిన్న చూపుఎందుకని మాజీ మున్సిపల్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా అన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్షాలు చేపట్టిన 9వ రోజు సూర్యాపేట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ శనివారం రిలే నిరాహార దీక్షను ప్రారంభించి వారు మాట్లాడారు. సూర్యాపేట చుట్టూ పట్టణ ప్రాంతాల్లో రైలు మార్గాలు ఉన్నప్పటికీ సూర్యాపేటకు మంజూరైన బుల్లెట్ ట్రైన్ ను అలైన్మెంట్ మార్చడం పాలకుల కుట్రను భంగం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. బుల్లెట్ ట్రైన్ ఉద్యమానికి ప్రజా ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని లేక పోతే ఉద్యమ ద్రోహులు గా మిగులుతారన్నారు. రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతున్న ఈ ఉద్యమానికి ప్రభుత్వం దిగి రావాల్సిందే నని ఆయన అన్నారు. ఈరోజు రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ నాయకులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, వారణాసి రమేష్, మల్లికార్జున్, గుణగంటి సురేష్, విజయ్, మల్లేశ్,మహేష్ , పద్మక్క దుర్గారావు ,శేఖర్, శంకర్ సంపత్ ,తూడి శ్రీనివాసరావు నజీర్, నాగార్జున, ఓరుగంటి రామ్మూర్తి,పాషా, రాము, దుర్గం బాలు మహేష్, రవి,సంపత్, శరత్ మరికొందరు దీక్షలో కూర్చున్నారు. వారికి పూల మాలలు వేసి ఉద్యమ అభినందనలు తెలిపిన వారిలో మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ధర్మార్జున్ , పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, రమణాచారి, చల్ల మల్ల నరసింహ, జీడి బిక్షం, కొత్తపల్లి శివకుమార్,మట్టపల్లి సైదులు , బుర్ర వెంకటేశ్వర్లు కునుకుంట్ల సైదులు, కారింగుల వెంకన్న,తన్నీరు వాసుదేవరావు, సట్టు నాగయ్య, అఖిల్, శేషగిరి పూర్ణ శశికాంత్,భయ్యా మల్లికార్జున్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం ఐదు గంటలకు కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి దీక్షను కూర్చున్న వారికి పండ్ల రసాలు అందజేసి దీక్ష విరమింప జేశారు.

## రెబ్బెన మండల కాంగ్రెస్ కమిటీ ఎన్నికకు సర్వసభ్య సమావేశం

### పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి: డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

రెబ్బెన: సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రెబ్బెన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ ఎన్నిక కోసం శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కిషన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ ఎన్నికకు సంబంధించి నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మండల కమిటీని పార్టీ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసి, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆత్రం సుగుణక్క సూచించారు. సంఘటన్ శ్రీజన్ అభియాన్ ద్వారా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం



చేయడంతో పాటు, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె ప్రకాష్ రావు, జిల్లా అధికార ప్రతినిధి దుర్గం రవీందర్, జిల్లా కార్యదర్శి చిరంజీవి గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చేన్న సోమశేఖర్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఏలగల సాయికుమార్, సీనియర్ నాయకులు బలరాం నాయక్,గోపాల్ నాయక్, ఈశ్వర్ నాయక్, ప్రభాకర్, సాంబ గౌడ్, దత్తేశ్వర్,ఇగురపు రవి, కుందరపు నాగేష్,ఇమ్ము, దుర్గం రాజేష్, రాజి రెడ్డి, చంద్రశేఖర్, ఇంద్ర ఫెలోషిప్ అసెంబ్లీ కోఆర్డినేటర్ విజయ,మహిళా నాయకులు శంకరమ్మ, పద్మ, రాజేశ్వరి, వార్డ్ సభ్యులు బనోత్ రవి, పాస్తం రాజు, నాయకులు గొగ్లర్ రాజేష్, ఆవిడపు గోపి,ఎర్ర సంతోష్, దేవర కొండ సంతోష్, గజ్జల శ్రూజన్, బాను ప్రసాద్,గండె సంతోష్,మడ్డి శ్రీను, ఇప్ప రమేష్,ఎర్గటి పోషం, దుర్గం అన్నజి, ఏండ్ల రవి, యువజన కాంగ్రెస్ ఉపాధ్యకులు సంజయ్, ఇంగు సాయికుమార్,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ఈరోజు నిజామాబాద్ జిల్లాలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న గారి ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ గారిని కలిసి మాదిగల కళ్యాణ మండపం కొరకు ఐదు ఎకరాల భూమిని కేటాయించి మాదిగ కళ్యాణ మండపానికి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మనవి చేస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లమారి సుధాకర్ గారు అలాగే రాష్ట్ర అధ్యక్షురాలు పోసాని అక్క జిల్లా అధ్యక్షురాలు లతక్క నగర అధ్యక్షులు సమాధాన మరియు వసంత రాహుల్ దేవేందర్ తదితరులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది


## పాలిటెక్నిక్ విద్యార్థులకు కీలక ప్రకటన..

తెలంగాణ లో జుజుజు ద్వారా దీ.ఎజుజు ద్వితీయ సంవత్సరం లో లెటరల్ ఎంట్రీ ప్రవేశాలు ఎప్పటిలాగే కొనసాగుతాయి..

మీ.

శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్






చిట్యాల మండల కేంద్రంలో ఆర్.బి న్యూస్ ఛానల్ లో రిపోర్టర్ పుల్ల రవీందర్ ఇంటి పై దాడి చేసి ఇంట్లో ఉన్న వస్తువులన్నీ దగ్నం చేసి కుటుంబ సభ్యులను భయ ప్రాంతాలకు గురి చేసిన వారిని చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని టిపిసిసి కార్యదర్శి అండ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ చైర్మన్ దబ్బెట రమేష్ అన్నారు రవీందర్ సుమారు రిపోర్టర్ గా 20 సంవత్సరాలుగా పనిచేస్తూ మండలంలో జరుగుతున్న సమస్యలను తెలుసుకుంటూ ఆర్ బి న్యూస్ ఛానల్ ద్వారా ప్రజల ముందుకు తీసుకొస్తున్నాడు ఇదే క్రమంలో చిట్యాల మండలంలో సిఆర్ పల్లి గ్రామంలో ఇద్దరు రైతుల మధ్య భూమి సమస్యను జరుగుతున్న క్రమంలో అబ్బెంగుల రాజయ్య అనే రైతు అన్యాయం జరిగిందని ఎవరికి చెప్పిన పట్టించుకుంటలేరని మండల కేంద్రంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి కొద్ది రోజుల నుండి ధర్నా చేస్తూ నిరసన తెలియజేస్తున్న ఇట్టి సమస్యను వార్త కవరేజ్ కోసం వారు వారి సమస్యను ప్రజల ముందుకి తీసుకొస్తు ఎప్పటికప్పుడు వారి చానల్ ద్వారా చూపిస్తున్నారు మరో రైతు వేణు అనే వ్యక్తి కొంతమంది వ్యక్తులను తీసుకుని వెళ్లి రవీందర్ ఇంట్లో చొరబడి వారి భార్యపై దాడి చేసి ఇంట్లోను వస్తువులన్నీ పగులగొట్టి ఇష్టం వచ్చిన రీతిలో బూతులు తిడుతూ వారి కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేసినారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ 100 పడకల హాస్పిటల్ లో చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన రవీందర్ పై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసి ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా చూడాలి నిజాన్ని నిర్భయంగా రాస్తూ నిత్యం ప్రజలతో కలిసిమెలిసి ఉండి జర్నలిస్టుల దాడిని ప్రజలు ప్రజాస్వామ్య వాదులు ముకుమ్మడిగా ఖండిస్తున్నాం...

దళిత రత్న దబ్బేట రమేష్ టిపిసిసి కార్యదర్శి అండ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ చైర్మన్....






# భవిష్యత్తు ఎలక్ట్రిక్ బైకులదే

**ఎంజీవన్ భూమి ఎలక్ట్రికల్ బైక్ కంపెనీ వ్యవస్థాపకులు రంగారెడ్డి మనోహర్‌రెడ్డి, సూర్యాపేట డీలర్ బూర మల్సూర్ గౌడ్**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :22 ( అన్వేషనేత్రం ):**

భవిష్యత్తులో ఎలక్ట్రిక్ బైకుల వినియోగం మరింత పెరగనుందని ఎంజీవన్ భూమి ఎలక్ట్రికల్ బైక్ కంపెనీ వ్యవస్థాపకులు రంగారెడ్డి మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అమ్మ గార్డెన్ ఎదురుగా ఉన్న ఎంఎన్ఆర్ బ్లాంకెట్ హాల్లో సీఅండ్ఎఫ్ సూర్యాపేట డీలర్ బూర మల్సూర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం పెరుగుతున్న ఇంధన ధరలు, కాలుష్య సమస్యలకు ఎలక్ట్రిక్ వాహనాలు మంచి ప్రత్యామ్నాయంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఎలక్ట్రిక్ బైకుల వినియోగంతో ఇంధన ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలపై అవగాహన పెంచుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వాటిని వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, జనార్దన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క అర్హుడి ఓటు ఓటర్ల జాబితాలో ఉండాలి

## సర్ 2 ప్రక్రియలో బిఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండాలి

## మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :22 ( అన్వేషనేత్రం):**

ప్రతి ఒక్క అర్హుడి ఓటు ఓటర్ల జాబితాలో ఉండేలా బిఎల్ ఏ లు అప్రమత్తంగా వ్యవహరించాలని మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. భారతీయ జనతా పార్టీ సూర్యాపేట పట్టణ కార్యాలయంలో శనివారం బిజెపి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఓటర్ లిస్ట్ సవరణ సర్ 2 కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సర్–2 ప్రక్రియపై బిఎల్ ఏ–2 లకు కట్టుదిట్టమైన దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఘట్టమని, ఇందులో ఏ ఒక్క అర్హుడైన ఓటరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకూడదని పిలుపునిచ్చారు.. ప్రస్తుతం కొనసాగుతున్న సర్ 2) ప్రాధాన్యతను ఆయన క్షుణ్ణంగా వివరించారు.జాబితా సవరణల సమయంలో సాంకేతిక కారణాల వల్ల లేదా ప్రతిపక్షాల కుట్రల వల్ల తప్పులు దొర్లే ప్రమాదం ఉందని, తద్వారా ఓటర్లకు నోటీసులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. "నోటీసులు వచ్చిన ప్రతి సందర్భంలోనూ క్షేత్రస్థాయిలో బిఎల్ ఏ–2లు వెంటనే స్పందించాలి. సదరు ఓటరుకు పూర్తి అండగా నిలిచి, ఎన్నికల అధికారులకు సరైన వివరణలు మరియు ఆధారాలను సమర్పించాలి. ఏ ఒక్క జాతీయవాద ఓటు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా కాపాడాల్సిన పూర్తి బాధ్యత బూత్ స్థాయి ఏజెంట్లపైనే ఉంది" అని సంకినేని స్పష్టం చేశారు.

సూర్యాపేటకు బుల్లెట్ రైలు కనెక్టివిటీ -- కేంద్రంతో సంప్రదింపులు

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన శంషాబాద్ (హైదరాబాద్) నుండి చెన్నై బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు సూర్యాపేట పట్టణం మీదుగా వెళ్లేలా తాము గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. అలైన్మెంట్ మరియు ప్రాథమిక సర్వే మ్యాప్‌ల ప్రకారం ఈ బుల్లెట్ రైలు కారిడార్ సూర్యాపేట గుండా సాగేలా చూసేందుకు కేంద్ర ప్రభుత్వ పెద్దలను, రైల్వే ఉన్నతాధికారులను త్వరలోనే స్వయంగా కలవనున్నట్లు ఆయన పేర్కొన్నారు. "ఈ విషయమై ఇప్పటికే కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ని కలిసి ప్రాథమికంగా చర్చించాము. రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలతో కూడా మాట్లాడామని, సూర్యాపేట ప్రజల దశాబ్దాల రైల్వే కల నెరవేరడమే కాకుండా, బుల్లెట్ ట్రైన్ వంటి మెగా ప్రాజెక్టు ఇక్కడికి వస్తే జిల్లా పారిశ్రామికంగా, ఆర్థికంగా ఊహించని స్థాయికి ఎదుగుతుందని ధీమా వ్యక్తంచేశారు. గత కాంగ్రెస్ పాలకుల హయాంలో రైల్వే లైన్ సూర్యాపేట రాకుండా తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా నాయకులు సలిగంటి వీరేందర్, మండల పార్టీ అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి, మాధవరపు అనిల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పందిరి రామ్ రెడ్డి, పేర్వాల లక్ష్మణరావు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలాయనికి అన్నపూర్ణ పరస్కారం

**సతీష్ కుమార్ శర్మకు గురుపురస్కారం ప్రదానం**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 ( అన్వేషనేత్రం ):**

జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయాస్వామి దేవాలయంకు దక్షిణ భారత దేశంలో ప్రముఖ దేవాలయాలకు మహాశాస్త సేవా సంఘం అందించే ప్రతిష్టాత్మకమైన అన్నపూర్ణ పురస్కారం లభించింది. ఈ సంఘం దక్షిణ భారతదేశంలో ఎంపికన 12 దేవాలయాల్లో జిల్లా కేంద్రానికి చెందిన ఈ దేవాలయం ఉండడం విశేశం. దీంతో పాటు దేవాలయ ప్రధాన అర్చకులు రేంటాల సతీష్ కుమార్ శర్మ దేవాలయంలో నిర్వహిస్తున్న విశేష పూజలతో పాటు ఆయన చేస్తున్న కార్యక్రమాలను గుర్తించిన సంఘం గురుపురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు అర్చకులు మాట్లాడుతూ దేవాలయానికి అన్నపూర్ణ పురస్కారం, సతీష్ కుమార్ శర్మ గురుపురస్కారం అందుకోవడం హర్షణీయమని అన్నారు. అనంతరం పలువురు ఆయనకు శుభాకాంక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో అనంతుల సూర్యనారాయణ, అనంతుల గణేష్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, యుగేందర్, శివ, వాసుదేవరావు, తేడ్ల ప్రభాకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల పరిష్కారానికి సమన్వయంతో అడుగులు

**త్వరిత న్యాయం.. శిక్షల**

**శాతం పెంపే లక్ష్యం**

**జిల్లా జడ్జి పి. వసంత్**





**నల్లగొండ, ఆగస్టు 22 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులను సత్వరం పరిష్కరించడంతోపాటు నిందితులకు శిక్షలు పడేలా దర్యాప్తు, న్యాయ ప్రక్రియను సమర్థంగా కొనసాగించాలని జిల్లా జడ్జి పి. వసంత్ సూచించారు. న్యాయ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు త్వరిత న్యాయం అందించాలని అన్నారు. నల్లగొండ కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో శనివారం జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా జడ్జి పి. వసంత్, కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ పాల్గొన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నేర, విచారణలో ఉన్న, పరారీ నిందితులు, నాన్ బెయిలబుల్ వారెంట్ కేసులపై సమీక్షించారు. కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల హాజరు, సాక్షుల సమన్లు, కేసు దస్త్రాలు, అభియోగపత్రాలు, న్యాయస్థానాలకు సమర్పించాల్సిన ఆధారాలపై చర్చించారు. ప్రాధాన్యత ఆధారంగా కేసులను గుర్తించి, ఒక్కో కేసుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. నాన్ బెయిలబుల్ వారెంట్ కేసుల్లో పరారీ నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విచారణలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. కేసుల దర్యాప్తు ప్రారంభం నుంచే పోలీసు అధికారులు, ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. న్యాయపరమైన, సాంకేతిక, పరిపాలనా సమస్యలను పరస్పర చర్చలతో పరిష్కరించుకోవాలని తెలిపారు. ఇటీవల కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపారెడ్డి హత్య కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసులను జిల్లా జడ్జి అభినందించారు. సుమారు 40 మంది సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి అరెస్టు చేయడాన్ని ప్రశంసించారు. సమావేశంలో అదనపు జిల్లా జడ్జి కే. కవిత, ఉప పోలీసు అధికారులు, సీఐలు, పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయశాఖ అధికారులు, కోర్టు విధుల సిబ్బంది పాల్గొన్నారు.

# హక్కులపై విద్యార్థులకు అవగాహన

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుజూర్నగర్ సబ్ కోర్ట్ సివిల్ జడ్జ్ శ్యాంసుందర్**

**నేరేడుచర్ల, ఆగస్టు 22 అన్వేషనేత్రం**



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా ) ఆధ్వర్యంలో మండల న్యాయ సేవా కమిటీ, హుజూర్‌నగర్ కమిటీ సంయుక్తంగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ నీరజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హుజూర్‌నగర్ సబ్‌కోర్టు సివిల్ న్యాయమూర్తి ఎన్. శ్యామ్ సుందర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు న్యాయ సేవలు, ప్రాథమిక హక్కులు, బాధ్యతలు, ఉచిత న్యాయ సహాయం, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్ వి రమణారెడ్డి, నేరేడుచర్ల ఎస్ఐ గోపాల్ రెడ్డి, లీగల్ ఎయిడ్ అడ్వకేట్ కాల్వ శ్రీనివాసులు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వనపర్తి శ్రీనివాసులు, స్టూడెంట్ కౌన్సిలర్ ఎం. గణేష్, అధ్యాపకులు డాక్టర్ ఎం. సైదులు ,ప్రణతి, వెంకన్న, సునీత, నరేందర్, ప్రసాద్, అంజయ్య, నరసింహచారి, వీరు,వెన్నల, జానకిరాంరెడ్డి, అన్వేష్ , వెంకన్న, జాన్ ఆఫ్ ఖాన్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నకిరేకల్‌లో నూతన చర్చి ప్రారంభం

నకిరేకల్, ఆగస్టు 22 (అన్వేషనేత్రం న్యూస్): నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన చర్చిని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులకు, క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నూతన ప్రార్థనా మందిరం ద్వారా ప్రజలకు దేవుని ఆశీస్సులు అందాలని, సమాజంలో శాంతి, సోదరభావం, ఐక్యత మరింత బలోపేతం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరియు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వచ్చే శంక్షేమ పథకాలను నిరుద్యోగయువకులు మరియు ప్రజలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. శాంతి, సోదరభావం, మతసామరస్యమే సమాజ అభివృద్ధికి పునాదులని పేర్కొన్నారు.

















# శ్రీ కంఠమహేశ్వర ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన నారగోని నీరజ శంకర్ గౌడ్

**కోదాడ,ఆగస్టు 22 : అన్వేషనేత్రం**

శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు,జై గౌడ ఉద్యమ జాతీయ ఉపాధ్యక్షుడు, శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు,నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ స్టేట్ పోలీస్ సెల్ చైర్మన్ కోదాడ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడు,గౌడ ముద్దుబిడ్డ,264 కంఠ మహేశ్వర స్వామి ఆలయాలలో భూరీవిగ్రహ దాత నారగోని నీరజ శంకర్ గౌడ్ శనివారం సూర్యాపేట జిల్లా గుడిబండ గ్రామములో నూతనంగా నిర్మితమవుతున్న కంఠ మహేశ్వర స్వామి ఆలయమునకు విగ్రహాలు అందించి సహకరించమని



కోరగా అందుకు నారగోని నీరజ శంకర్ గౌడ్ అంగీకరించారు. దానితో ఉత్సాహంగా ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించినారు. కాగా నారగోని నీరజ శంకర్ గౌడ్ గుడిబండలో నిర్మితమవుతున్న ఆలయానికి విచ్చేసి నిర్మాణపనులను పరిశీలించి తగు సూచనలు చేశారు.బహుజన సమాజ అభివృద్ధే లక్ష్యంగా పాటుపడిన ఇండియన్ రాబిన్ హుడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను ఆదర్శంగా తీసుకొని గౌడ సమాజ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం గౌడన్నల సంక్షేమానికి ఐక్యతకి అందరం కలిసి పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాత గుడిబండ గౌడ్స్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కేశ గాని నాగేశ్వరావు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సోమ గాని నరసింహ గౌడ్, యరగాని లక్ష్మయ్య గౌడ్, శ్రీ కంఠ మహేశ్వర ఆలయ పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షుడు రఘు రామకృష్ణ గౌడ్ పెద్ద గౌడ్ కుక్కుడపు బుచ్చయ్య గౌడ్,గుడిబండ గౌడ్స్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





ఈరోజు చిన్న శంకరంపేట మండలం కేంద్రంలోని ఆల్ ఇండియా దామా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అచ్చంపేట శంకర్ సార్ గారు జాతీయ జనగణలో భాగంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా ఓబిసి కాలం ఉండాల్సిందేనని ఆలిండియా దమ్మా పార్టీ కోరడం జరిగింది కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఓబీసీలను విస్మరిస్తే రాజకీయపరంగా తీవ్ర నష్టం పోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం సామాజిక ఆర్థిక రంగాలలో దేశం అభివృద్ధి చెందుతుంది అంటే కేవలం బీసీ వల్లనే అనేది కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉన్నది స్వతంత్రం వచ్చిన తర్వాత దూరదృష్టి లోపం వలన జనగణ చేయడం లేదు కావున ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణ జాతీయ జన గణన చేయవలెనని డిమాండ్ చేస్తున్నాం 1931 నుండి ఇప్పటివరకు జాతీయ జన గణన జరగలేదు ఇప్పటికైనా ఓ బీసీల కాలం పెట్టి జనాభా ప్రాతిపదికన విద్యా వైద్య రిజర్వేషన్ ప్లాన్ బడ్జెట్ కేటాయింపులకు ఆల్ ఇండియా దమ్మా పార్టీ డిమాండ్ చేస్తుంది బీసీలను విస్మరిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో ఉండవు అని హెచ్చరిస్తున్నాం డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ రాష్ట్రంలో బీసీలను 56.8% ఉన్నారు అని గుర్తించినందుకు అభినందిస్తున్నాం అని మేము కోరుకున్నాం ఇట్టి సమావేశంలో దివ్యాంగుల కోసం కూడా మాట్లాడడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు ఆరువేల 16 రూపాయ వృద్ధులకు వితంతువులకు నాలో వేల 16 రూపాయలు ఇస్తానని ఇప్పటికి కూడా ఎలాంటి ఊసుపోసు లేకుండా చేస్తుంది ప్రభుత్వం దీనికి మేము చాలా ఖండిస్తున్నాము ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం మేము అడిగిన విషయం కాకుండా తమంతల తాము చెప్పిన ప్రకారంగా ఇవ్వకపోవడం చాలా దురదృష్టక కరమని మేం భావిస్తున్నాం ఇట్టి కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు బీసీ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కుమ్మరి కుమార్ మరియు జిల్లా విఎస్పిఎస్ జిల్లా అధ్యక్షుడు బాచుపల్లి పాండు జిల్లా ప్రధాన కార్యదర్శి నందిగల భూమయ్య వాసు రామ్ నాయక్ రమేష్ చిప్పకృష్ణ రెడ్యానాయక్ తదితరులు భిక్షనాయక్ చందర్ నాయక్ శంకర్ ప్రసాద్ నాయక్ పాల్గొనడం జరిగింది.

# రెబ్బెన మండల కాంగ్రెస్ కమిటీ ఎన్నికకు సర్వసభ్య సమావేశం

## పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి: డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

రెబ్బెన: సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రెబ్బెన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ ఎన్నిక కోసం శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కిషన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ ఎన్నికకు సంబంధించి నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మండల కమిటీని పార్టీ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసి, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆత్రం సుగుణక్క సూచించారు. సంఘటన్ శ్రీజన్ అభియాన్ ద్వారా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడంతో పాటు, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె ప్రకాష్ రావు, జిల్లా అధికార ప్రతినిధి దుర్గం రవీందర్, జిల్లా కార్యదర్శి చిరంజీవి గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చేన్న సోమశేఖర్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఏలగల సాయికుమార్, సీనియర్ నాయకులు బలరాం నాయక్,గోపాల్ నాయక్, ఈశ్వర్ నాయక్, ప్రభాకర్, సాంబ గౌడ్, దత్తేశ్వర్,ఇగురపు రవి, కుందరపు నాగేష్,ఇమ్ము, దుర్గం రాజేష్, రాజి రెడ్డి, చంద్రశేఖర్, ఇంద్ర ఫెలోషిప్ అసెంబ్లీ కోఆర్డినేటర్ విజయ,మహిళా నాయకులు శంకరమ్మ, పద్మ, రాజేశ్వరి, వార్డ్ సభ్యులు బనోత్ రవి, పాస్తం రాజు, నాయకులు గొగ్లర్ రాజేష్, ఆవిడపు గోపి,ఎర్ర సంతోష్, దేవర కొండ సంతోష్, గజ్జల శ్రుజన్, బాను ప్రసాద్,గండె సంతోష్,మడ్డి శ్రీను, ఇప్ప రమేష్,ఎర్గటి పోషం, దుర్గం అన్నజి, ఏండ్ల రవి, యువజన కాంగ్రెస్ ఉపాధ్యకులు సంజయ్, ఇంగు సాయికుమార్,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







నకిరేకల్ పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చికిత్స చేయించుకున్న వారికి అద్దాలను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. "ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత కంటి వైద్య శిబిరాలను నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తాం" అని తెలిపారు.అవసరమైన వారికి కంటి పరీక్షలు, చికిత్సలు అందించడంతో పాటు ఆపరేషన్లు చేయించి కంటి అద్దాలను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**నల్గొండ జిల్లా :-**

కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు ఉగ్గిడి శ్రీనివాస్ గారి తండ్రి ఉగ్గిడి పెద్ద మల్లయ్య గారు ఇటీవల మృతి చెందగా వారి దశదిన కర్మకు హజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు







నకిరేకల్ పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చికిత్స చేయించుకున్న వారికి అద్దాలను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. "ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత కంటి వైద్య శిబిరాలను నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తాం" అని తెలిపారు.అవసరమైన వారికి కంటి పరీక్షలు, చికిత్సలు అందించడంతో పాటు ఆపరేషన్లు చేయించి కంటి అద్దాలను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రామారెడ్డి సేవలు ఆదర్శం

**నల్లగొండ, ఆగష్టు 22 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

తెలంగాణ రెడ్డి సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలను సంఘ కార్యాలయంలో నిర్వహించారు. గ్రంథాలయ మాజీ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి, తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర నాయకుడు వంగల అనిల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రామారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో విద్యాభివృద్ధి, మహిళా




విద్య, సామాజిక సేవకు రామారెడ్డి విశేష కృషి చేశారని తెలిపారు. పోలీసు శాఖలో ఉన్నత పదవిలో కొనసాగుతూనే ప్రజాసేవకు అంకితమై, విద్యాసంస్థల అభివృద్ధి, పేద విద్యార్థుల ప్రోత్సాహానికి తోడ్పాటునందించారని పేర్కొన్నారు. బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిన ఆయన విద్యతోనే సమాజ అభ్యున్నతి సాధ్యమని విశ్వసించారని తెలిపారు. దాతగా, విద్యాభిమానిగా ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. రామారెడ్డి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని విద్య, సామాజిక సేవ, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రెడ్డి సంఘం జిల్లా నాయకులు గాదె సైదిరెడ్డి, కోమటిరెడ్డి అరుణ, బుచ్చిరెడ్డి, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, దొనాల నాగార్జున రెడ్డి, గుండ్రెడ్డి వెంకటరెడ్డి, ఏమిరెడ్డి సతీష్ రెడ్డి, అలుగుబెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి, అనిల్ రెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, సంఘ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# నాగార్జునసాగర్ నీరు ఎక్కడికి పోతోంది?

## రైతులకు సాగునీరు అందకపోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నల్లగొండ / నకిరేకల్, ఆగష్టు 22 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

నకిరేకల్ పెద్ద చెరువును మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ఎప్పుడూ నీటితో కళకళలాడిన పెద్ద చెరువు ప్రస్తుతం ఎండిపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆరోపించారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు నీరు తరలిపోతున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నాగార్జునసాగర్‌లో నీటి నిల్వలు పూర్తిస్థాయికి చేరకపోవడానికి కారణాలపై ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పోతిరెడ్డిపాడు ద్వారా క్రమం తప్పకుండా నీరు తరలిపోతోందని, నాగార్జునసాగర్‌లో నీటి నిల్వలు ఉన్నప్పటికీ పెద్ద మొత్తంలో నీటిని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకెళ్లడం వల్ల సాగర్ నిండే పరిస్థితి లేదని విమర్శించారు. నల్లగొండ జిల్లాపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతోందని, తాగునీరు, సాగునీరు అందించడంలో విఫలమైందని ఆరోపించారు. చెరువులు, కాలువలు నిండితే ఇసుక అక్రమ వ్యాపారానికి అవకాశం ఉండదనే ఉద్దేశంతోనే నీటిని తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నకిరేకల్ నియోజకవర్గంలోని పెద్ద చెరువుతో పాటు అయిటీపాముల, గొల్లపాడు, బొల్లెపల్లి, మంగళపల్లి, నోముల, కడపర్తి తదితర ప్రాంతాల్లోని చెరువులకు ఏఎంఆర్ ప్రాజెక్టు ద్వారా నీరు అందించామని తెలిపారు. పానగల్ ఎత్తిపోతల పథకం నుంచి బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు వరకు నీటిని తరలించే పనులను గతంలో చేపట్టామని, తన ఎమ్మెల్యే హయాంలో బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టుకు ప్రయోగాత్మకంగా నీటిని విడుదల చేశామని లింగయ్య తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాజెక్టును ప్రారంభించినప్పటికీ, ప్రస్తుతం సాగునీరు అందడం లేదని ఆరోపించారు. లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ప్రాజెక్టులో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ రైతులకు ప్రయోజనం కలగడం లేదన్నారు. రైతులు విద్యుత్, సాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఇకనైనా మౌనం వీడి రైతుల సమస్యలకు సమాధానం చెప్పాలని చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# శ్రీలంకతో రెండో టెస్ట్ కు కుల్దీప్‌పై వేటు!!

శ్రీలంకతో రెండు టెస్టల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా ఆఖరి పోరుకు సన్నదమవుతోంది. ఆదివారం నుంచి కొలంబో వేదికగా జరిగే రెండో టెస్ట్‌లో ఆతిథ్య శ్రీలంకతో అమీతుమీ తేల్చుకోనుంది. తొలి టెస్ట్ తరహాలోనే కొలంబోలోనూ ఆధిపత్యం చెలాయించి 2–0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలనే లక్ష్యంతో భారత్ ఉంది. తద్వారా డబ్ల్యూటీసీ 2027 ఫైనల్ బెర్త్ అవకాశాలను మెరుగుపర్చుకోవాలనుకుంటుంది.తొలి టెస్ట్‌లో భారత్ మూడు విభాగాల్లో సత్తా చాటింది. అయితే కుల్దీప్ యాదవ్ వైఫల్యం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో (1/65) ఒకే ఒక్క వికెట్ తీసిన కుల్దీప్ యాదవ్.. రెండో ఇన్నింగ్స్‌లో (0/37) ఒక్క వికెట్ పడగొట్టలేకపోయాడు. మరోవైపు మానవ్ సుతర్ 10 వికెట్లతో సత్తా చాటగా.. జడేజా నాలుగు వికెట్లు పడగొట్టాడు. దాంతో కుల్దీప్ యాదవ్‌పై విమర్శలు వస్తున్నాయి.అయితే కుల్దీప్ యాదవ్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేదని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అనగా.. అతి తక్కువ ఓవర్లు బౌలింగ్ చేసి ఎక్కువ పరుగులిచ్చాడని ఆకాశ్ చోప్రా తెలిపాడు. ఈ క్రమంలోనే రెండో టెస్ట్ నుంచి కుల్దీప్ యాదవ్‌ను తప్పించి అతని స్థానంలో డొమెస్టిక్ వెటరన్ స్పిన్నర్ సరాన్ష్ జైన్‌ను ఆడిస్తారనే చర్చ జరుగుతోంది. అదే జరిగితే 33 ఏళ్ల వయసులో అరంగేట్రం చేసిన భారత క్రికెటర్‌గా సరాన్ష్ జైన్ నిలవనున్నాడు.మరోవైపు భారత్ మూడో స్పిన్నర్‌తో ఆడాలనుకుంటే కుల్దీప్ యాదవ్‌ను కొనసాగించాలని అశ్విన్ సూచించాడు. ఆకాశ్ చోప్రా మాత్రం కుల్దీప్ యాదవ్ స్థానంలో సరాన్ష్ జైన్‌ను ఆడించవచ్చని అంచనా వేసాడు. మరి టీమ్‌మేనేజ్‌మెంట్ ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. తొలి టెస్ట్‌లో ధ్రువ్ జురెల్ గాయపడ్డాడు. మూడో రోజు ఆటలో ఫీల్డింగ్ చేస్తుండగా.. అతని ఎడమ చీలమండకు గాయమైంది. దాంతో అతను మైదానం వీడగా.. సర్ఫరాజ్ ఖాన్ సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా మ్యాచ్‌లో కొనసాగాడు. ప్రస్తుతం అతని గాయాన్ని బీసీసీఐ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తుందని తెలుస్తోంది. గాయం తీవ్రత ఎక్కువగా ఉంటే రెండో టెస్ట్‌కు ధ్రువ్ జురెల్ దూరం కానున్నాడు. అతని స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ బరిలోకి దిగుతాడు. తొలి టెస్ట్‌లో జురెల్ హాఫ్ సెంచరీతో రాణించాడు. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. ఓపెనర్లుగా కేఎల్ రాహుల్, జైస్వాల్ ఆడనుండగా.. దేవదత్ పడిక్కల్ ఫస్ట్ డౌన్‌లో బరిలోకి దిగనున్నాడు. శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా మిడిలార్డర్‌లో ఆడనున్నారు. తొలి టెస్ట్‌లో విఫలమైన జైస్వాల్, శుభ్‌మన్ గిల్ సత్తా చాటాల్సిన అవసరం ఉంది. మానవ్ సుతార్ స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా ఆడనుండగా.. సిరాజ్, ప్రసిధ్ కృష్ణ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు.

# సచిన్‌తో పోల్చితే కోహ్లీనే అత్యుత్తమ ఆటగాడు

## సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్

భారత క్రికెట్ దిగ్గజాలైన సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీలో ఎవరు అత్యుత్తమం అనే చర్చ తరుచూ జరుగుతూనే ఉంటుంది. భారత క్రికెట్ ఐకాన్స్ అయిన ఈ ఇద్దరి మధ్య పోలిక అనవసరమని చాలా మంది మాజీ క్రికెటర్లు సమాధానం చెప్పేందుకు తప్పించుకున్నారు. ఇద్దరి క్రికెటర్ల తరాలు భిన్నమైనవని, ఇద్దర్ని పోల్చడం సరికాదని అభిప్రాయపడ్డారు. కానీ తాజాగా సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్‌ను ఇదే ప్రశ్న అడగ్గా.. నిర్మొహమాటంగా సమాధానం చెప్పాడు. సచిన్‌తో పోల్చితే విరాట్ కోహ్లీనే అత్యుత్తమ ఆటగాడని అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా టెస్ట్‌ల్లో విదేశీ గడ్డపై విరాట్ కోహ్లీ రాణించినట్లుగా సచిన్ ఆడలేకపోయాడని తెలిపాడు. విరాట్ కోహ్లీ విదేశీ గడ్డపై భారత బ్యాటింగ్ స్థాయిని పెంచారని, తన సమకాలీన ఆటగాళ్లు కూడా అక్కడి పరిస్థితుల్లో మెరుగ్గా రాణించేలా ప్రేరేపించారని ఏబీడీ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా పేర్కొన్నాడు. 'విదేశాల్లో సచిన్ టెండూల్కర్ ఒక ప్రమాణాన్ని నెలకొల్పాడు. కానీ కోహ్లీ ఆ ప్రదర్శనలను మరో స్థాయికి తీసుకెళ్లాడు. టెస్ట్ క్రికెట్‌లో 15,921 పరుగులు, 51 సెంచరీలతో సచిన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. 176 ఇన్నింగ్స్‌ల్లో విదేశీ గడ్డపై 51 సగటుతో పరుగులు చేశాడు. మరోవైపు విరాట్ కోహ్లీ 123 టెస్ట్‌ల్లో 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. విదేశాల్లో కోహ్లీ సగటు 68 మ్యాచ్‌ల్లో 41గా ఉంది. భారత్ కోసం సచిన్ కొత్త ఒరవడిని ప్రారంభించినా.. విరాట్ కోహ్లీ అంతటి స్థాయి అప్పట్లో సచిన్‌కు లేదు. విదేశాల్లో బౌన్సీ, సీమింగ్ పిచ్‌లపై కూడా రాణించవచ్చని నిరూపించిన మొదటి వ్యక్తి సచిన్'అని ఏబీ డివిలియర్స్ చెప్పుకొచ్చాడు. విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్ అడుగుజాడల్లో దేవదత్ పడిక్కల్, కేఎల్ రాహుల్ కొనసాగుతున్నారని డివిలియర్స్ పేర్కొన్నాడు. 'కేఎల్ రాహుల్‌కు మంచి టెక్నిక్ ఉంది. అతను భారత జట్టుకు ఒక పెద్ద ఆస్తి. కానీ విదేశాల్లో అతని సగటు కేవలం 34 మాత్రమే. ఈ విషయంలో అతను ఇంకా మెరుగవ్వాలి. క్రీజులో సెట్ అయిన తర్వాత భారీ స్కోర్లు చేయాలి. కేవలం సెంచరీలే కాకుండా డబుల్ సెంచరీలు చేయాలి. ఎందుకంటే కొత్త బంతికి ఔటవ్వడం ఎప్పుడైనా జరగవచ్చు. కాబట్టి మెరుగైన ఆరంభాన్ని భారీ స్కోర్లుగా మల్చాలి'అని డివిలియర్స్ సూచించాడు.





RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA





# తల్లిదండ్రుల మధ్య సేదదీరిన విజయ్ దేవరకొండ

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ తన కుటుంబంతో గడిపిన మధురమైన క్షణాలకు సంబంధించిన ఒక క్యూట్ ఫోటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ పిక్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. భారీ వర్షాల కారణంగా విజయ్ తాజా సినిమా షూటింగ్ అనూహ్యంగా రద్దు కాగా, ఆ సమయాన్ని ఆయన పూర్తిగా తన కుటుంబంతో కలిసి విశ్రాంతిగా గడపాలని నిర్ణయించుకున్నారు. చిన్నతనంలో తాను ఎంతో ఇష్టపడే ప్రదేశంలో, తన తల్లిదండ్రుల మధ్య హాయిగా నిద్రపోతున్న ఒక అరుదైన ఫోటోను ఆయన తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఈ పిక్‌కు విజయ్ క్యాప్షన్ ఇస్తూ, వర్షం కారణంగా షూటింగ్ రద్దయిందని, చిన్ననాటి ఇష్టమైన ప్రదేశంలో మధ్యాహ్నం పూట ఇలా ప్రశాంతంగా నిద్రపోవడం వల్ల తన ఎనర్జీ రీఛార్జ్ అయిందని తెలిపారు.

# మమితా బైజు ..మరో మూవీతో సిద్ధం

'

ఇప్పుడెందుకు చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావు' అంటూ 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంతో ఇటీవలే తెరపై సందడి చేసి కుర్రకారుని ఆకట్టుకుంది అందాల తార మమితా బైజు. ఇప్పుడీ జోష్‌లోనే మరో ప్రేమకథతో ప్రేక్షకుల్ని అలరించడానికి రెడీగా ఉంది. ఆమె, నివిన్ పౌలీ జంటగా నటించిన చిత్రం 'బెత్లెహెం కుడుంబ యూనిట్'. 'ప్రేమలు' ఫేమ్ గిరీశ్ ఏడీ తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు సినీప్రియుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో భాగంగానే తాజాగా మరో పోస్టర్‌ను ఇన్‌స్టా వేదికగా పంచుకుంది మమిత. అందులో ఆమె కూర్చొని చిరునవ్వులు చిందిస్తూ ఆకట్టుకుంటుంది. ఫహాద్ ఫాజిల్, దిలీష్ పోతాన్ నిర్మించిన ఈ రొమాంటిక్ ప్రేమకథా చిత్రం ఈ నెల 21న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది.



# రంభ ఊర్వశి మేనక నుంచి మరో పాట విడుదల

'రంభ ఊర్వశి మేనక' అంటూ అల్లరి చేయడానికి సిద్ధమయ్యారు అల్లరి నరేశ్. ఆయన ప్రధానపాత్రలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇందులోని రెండో పాటను విడుదల చేశారు. 'బ్యాడ్ టైమ్ బ్యాండ్ బాజా' అంటూ సాగే ఈ పాటలో వెళ్లవే పేదరికం.. ఇక్కడే ఇల్లరికం అనే లిరిక్స్ నేపథ్యానికి తగినట్లుగా ఉన్నాయి. చంద్రమోహన్ చింతా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నరేశ్‌కు జోడీగా సురభి నటించారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434